# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

ఆదివారం 08.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## కాళేశ్వరం కూలితే.. ఈ నీళ్లెక్కడివి?



8లో..

# గణపతి లొంగిపోండి

అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోతే ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలనూ ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. నక్సలైట్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో ఉందని చెప్పారు. వారిపై కేసుల తీవ్రతను పరిశీలించి వేటిని ఎత్తేయవచ్చో నిర్ణయించడానికి ఉన్నత స్థాయి కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు. మావోయిస్టు పార్టీకి చెందిన 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయారు.

అటు పోలీసులు కానీ, ఇటు మావోయిస్టులు కానీ ప్రాణం కోల్పోవడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే మావోయిస్టు అగ్రనేత సహా తెలంగాణకు సంబంధించిన మిగిలిన ఏడుగురు మావోయిస్టు నాయకులు లొంగిపోవాలని పిలుపునిచ్చారు.



8లో..



### రాష్ట్ర కమిటీ మాయమైంది : డీజీపీ

మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అంతర్ధానమైందని, ఇంకా అందులో ఎవరు లేరని డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించారు. ఉన్నత నాయకత్వం లొంగిపోయిన నేపథ్యంలో ఆయుధాలతో అడవుల్లో చెల్లాచెదరైన మావోయిస్టు దళ సభ్యులను వెతికి పట్టుకుని లొంగిపోవడానికి తీసుకుని వచ్చామని చెప్పారు. శనివారం లొంగిపోయిన 130 మందిలో 125 మంది ఛత్తీస్‌గఢ్ కు చెందిన వారని, తెలంగాణకు చెందిన వారు ఐదు గురని వివరించారు. రాష్ట్ర కమిటీ నాయకులు ముగ్గురు, రీజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, డివిజన్ కమిటీ నాయకులు పది మంది, ఏరియా కమిటీ సభ్యులు 46 మంది, 70 మంది దళ సభ్యులు ఉన్నారని వెల్లడించారు. పీఎల్‌జీఎ మొదటి బెటాలియన్‌కు చెందిన 42 మంది, తెలంగాణ కమిటీలోని 30 మంది, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోని 32 మంది, సెంట్రల్ రీజనల్ కమాండ్ కంపెనీకి చెందిన 16 మంది, కేంద్ర కమిటీ సభ్యుల వ్యక్తిగత సిబ్బంది పదిమంది లొంగిపోయిన వారిలో ఉన్నారని శివధర్ రెడ్డి వివరించారు.

- పూర్తిగా ఉచిత వైద్య చికిత్స అందిస్తాం
- మిగిలిన మావోయిస్టులంతా జనంలోకి రావాలి
- లొంగిపోయిన వారికి ఇల్లు, ఆరోగ్య భద్రత కార్డు
- ఆత్మగౌరవంతో బతికే వాతావరణం కల్పిస్తాం
- కేసుల ఎత్తివేతపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగం కండి
- రాజకీయాల్లోకి వస్తే సంతోషం: రేవంత్‌రెడ్డి
- సీఎం ముందు 130 మంది నక్సల్స్ లొంగుబాటు

# ఫైనల్ ఫైట్

## నేడు భారత్, న్యూజిలాండ్ తుది పోరు

టైటిల్‌పై కన్నేసిన ఇరు జట్లు

టీ20 ప్రపంచ కప్ టోర్నీ



**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. నెల రోజుల నుంచి అభిమానులను అలరిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఫైనల్ ఫైట్‌కు సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల వ్యవధిలో ఆతిథ్య భారత్, న్యూజిలాండ్ మధ్య తుది పోరు జరుగనుంది. 20 జట్ల సమాహారంతో మొదలైన వరల్డ్‌కప్ ఆఖరి అంకానికి చేరుకుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ముచ్చటగా మూడోసారి కప్‌ను ముద్దాడేందుకు సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని టీమ్‌ఇండియా కల సాకారం చేసుకోవాలని చూస్తుంటే.. సుదీర్ఘ కాలంగా అందని ద్రాక్షగానే మారిన వరల్డ్‌కప్ టైటిల్ కోసం కివీస్ చకోర పక్షిలా వేచిచూస్తున్నది. ప్రపంచంలోని రెండు మేటి జట్ల మధ్య పోరు కోట్లాది మంది ఫ్యాన్స్‌ను అలరించడం ఖాయంగా కనిపిస్తుండగా, ఆఖరి పోరాటానికి భారత్, న్యూజిలాండ్ అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి.మెగాటోర్నీలో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి మినహాయిస్తే ఎదురుపడ్డ ప్రత్యర్థినల్లా చిత్తుచేసిన టీమ్‌ఇండియా.. ఫైనల్లోనూ కివీస్ భరతం పట్టాలని చూస్తున్నది. పొట్టి ఫార్మాట్‌లో గత మూడేండ్లుగా తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న భారత్ రికార్డు స్థాయిలో మూడోసారి టైటిల్ ఒడిసిపట్టుకునేందుకు తహతహలాడుతున్నది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఇప్పటి వరకు సిరీస్ కోల్పోని టీమ్‌ఇండియా అదే పంథాను కొనసాగించేందుకు అడుగులు వేస్తున్నది. అయితే కివీస్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఉండటం టీమ్‌ఇండియాకు ఒకింత ప్రతికూలంగా కనిపిస్తున్నది. దీనికి తోడు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అభిమానుల కండ్ల ముందు కదలాడుతున్నది. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా టైటిల్ ఆశలపై ఆసీస్ నీళ్లు గుమ్మరించిన క్షణాలు ఫ్యాన్స్ మదిలో మెదులుతూనే ఉన్నాయి.

# 16 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

పునరుద్ధరించిన శాసనమండలి నేడు ప్రారంభం



**హైదరాబాద్, మార్చి 7 :** రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి.. 16వ తేదీ ఉదయం 11.45 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయని తెలిపారు. తొలి రోజు శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-227) వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నెల 30 వరకూ సమావేశాలు జరపాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కాగా, పునరుద్ధరించిన శాసనమండలి భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొంటారు.

# బెంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన వివాదాస్పదం

### సీఎం కలవలేదని ముర్ము అసంతృప్తి

### రాష్ట్రపతిని అవమానించారు ప్రధాని మోదీ

**కోల్‌కతా, మార్చి 7:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్‌లో జరిపిన పర్యటన వివాదాస్పదమయింది. తనను కలవడానికి ముఖ్యమంత్రిగానీ, ఇతర మంత్రులుగానీ రాలేదని రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేయగా, ఆమె బీజేపీ వారు చెప్పినట్టు మాట్లాడుతున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. డార్జిలింగ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 9వ అంతరాజతీయ సంతాల్ సమ్మేళనాన్ని ప్రారంభించేందుకు ఆమె రాష్ట్రానికి వచ్చారు. అయితే ఇరుకుగా ఉందన్న కారణంతో చివరి నిమిషంలో సమావేశ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసిందని రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఆ స్థలాన్ని చూశానని, అక్కడ అయిదు లక్షల మంది కూర్చోవచ్చని చెప్పారు. 'ఇది చాలా విచారకరం' అని వ్యాఖ్యానించారు. సమావేశాన్ని బిధాన్‌నగర్ నుంచి గోసాయిపూర్‌కు మార్చడాన్ని తప్పుపట్టారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ ఇలాంటి పరిణామాలు గతంలో ఎప్పుడూ జరగలేదని అన్నారు. సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యం. గిరిజనుల సాధికారితపై విశ్వాసం ఉన్నవారు నిరాశ చెందారని వ్యాఖ్యానించారు. గిరిజన జాతికి చెందిన రాష్ట్రపతికి బాధ కలిగించడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హద్దులను దాటిందని, రాష్ట్రపతిని అగౌరవ పరిచిందన్నారు. రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యలపై మమతా బెనర్జీ స్పందించారు. కోల్‌కతాలో ఆమె మాట్లాడుతూ బీజేపీ సలహాల మేరకు ఆమె మాట్లాడుతున్నారని అన్నారు. మణిపూర్, ఛత్తీస్‌గఢ్‌లలో గిరిజనులపై అత్యాచారాలు జరిగినా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆమెను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎవరూ వెళ్లలేదనడం సరికాదని చెప్పారు. "ఆ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదు. దానిని ఎవరు నిర్వహిస్తున్నారో, నిధులు ఎవరు ఇచ్చారో కూడా తెలియదు" అని మమత వ్యాఖ్యానించారు.



"సంవత్సరానికి ఒకసారి వస్తే వెంట నేనుంటా. కానీ పదేపదే వస్తున్నారు. ప్రతి సారీ ఎలా వెళ్లగలను? గాలిపటం ఎగురవేస్తుంటే మాంజా పట్టుకొని తిరుగుతున్నట్టు తిరగలేం కాదా" అని వ్యాఖ్యానించారు.

# క్లైమాక్స్‌కి ఫిరాయింపుల వ్యవహారం

### ముగిసిన ఎమ్మెల్యేల విచారణ

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్‌కి చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై నేడు స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో పది మంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.



# హైదరాబాద్‌లో

## కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు



9లో..

నగర ప్రజల ఆ రోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.

# అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

**వాస్తవం : కాటారం**



కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ట్రాఫిక్ పరంగా కీలక కూడలిగా మారింది. మంథని, మహదేవ్‌పూర్, హనుమకొండ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు ఇక్కడ కలవడంతో రోజంతా వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయి.మండల కేంద్రానికి వచ్చే బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, సరుకు రవాణా లారీలతో పాటు ఇసుక లారీలు ఒకేసారి చౌరస్తా వద్ద చేరుకోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. రద్దీ సమయంలో వాహనాలు నెమ్మదిగా కదలడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.చౌరస్తా పరిసరాల్లో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య దుకాణాలు ఉండటంతో పాదచారుల రాకపోకలు కూడా అధికంగా ఉన్నాయి. ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ లేకపోవడంతో రహదారి దాటే వారికి ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతు న్నారు.

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత



**మార్కుక్, వాస్తవం :**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నారని నర్సమ్మ శరదయ్య కుమార్తె సుప్రియ వివాహానికి బిఆర్ఎస్ పామట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, యూత్ అధ్యక్షులు బోయిని మురళి,వార్డ్ సభ్యులు, బోయిని మల్లేష్, దండు కరుణాకర్, లక్ష్మీ కరుణాకర్, నీరుడి రాజు,మన్నే నరేష్,మల్లేష్, వెంకటేష్,కనకయ్య,ఆంజనేయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను

# సందర్శించిన ఎంపీడీవో



**వాస్తవం : రామగుండం రూరల్ :** పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి విద్యార్థులు అన్ని రంగాల్లో వారిని తీర్చిదిద్దాలన్నారు. నిత్యవసర వసతులు , భోజన వసతులు సరిగ్గా కల్పిస్తున్నారా లేదా అని పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బైరి వేణుమాధవ్,సర్పంచ్ ఆరు ముళ్ళ మాధవి- మల్లేష్, పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, పంచాయతీ కార్యదర్శి సాగర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యం

**తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమం**

**వాస్తవం : కాటారం**






ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కాటారం మండలం పరిధిలో విస్తృత శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన శుభ్రత కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం, గదులు, పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తూ చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా ఉండటంతో శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచించారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని తహసీల్దార్ తెలిపారు. కార్యా లయ ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతో పాటు మొక్కల సంరక్షణ చర్యలు కూడా చేపట్టారు. అదే విధంగా గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా విస్తృత శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదులు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండం శోభరాణి, ఉప సర్పంచ్ నగేష్, వార్డు సభ్యుడు మహేందర్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ పాల్గొని శుభ్రత పనులను పర్యవేక్షించారు. గ్రామంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వారు తెలిపారు.

## గ్రామాలకు 21.04 కోట్ల

# ఆర్థిక సంఘం నిధులు విడుదల

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026,17 ఫిబ్రవరి 2026,26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు,టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు,జీతాల చెల్లింపు,ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని,టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# వేలాల పుష్కర ఘాట్ పనులను పరిశీలించిన విద్యుత్ అధికారులు

**వాస్తవం : జైపూర్ మార్చి 07**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ వేలాల 2027 పుష్కరాల పనులను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కోసం పరిశీలించి విద్యుత్ సిబ్బందికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగ స్వప్న నగేష్ డి ఈ దుర్గం మల్లేష్ ఏ ఈ మనోహర్ ఫోర్ మెన్ శ్రీనివాస్ ఎస్ ఎస్ ఐ యండి గౌస్ లైన్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల విజయమే
# సమాజానికి నిజమైన అభివృద్ధి

**యూత్ కాంగ్రెస్ నేత న్యాత నవీన్**

**వాస్తవం : చందుర్తి**

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో చందుర్తి మండలం ఎన్గల్, జోగాపూర్, మూడపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ప్యాడ్స్, ఇతర ఎగ్జామ్ సామాగ్రిని పంపిణీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ..... విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలకు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రుల పేరు, తమకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల ప్రణయ్, పసుల అనూక్, ఉదయ్, అశోక్, నరేష్, జోగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ గంట మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి, రాజు, మూడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సంటి యేసుదాసు, బాణాల రవీందర్ రెడ్డి, రవి,, పెంట శ్రీకాంత్, మోహన్, మూడు గ్రామాల ఉపాధ్యాయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరీక్షల వేళ
# విద్యార్థులకు అండగా స్వయంకృషి సేవా సంస్థ



**పరీక్షల సామాగ్రి పంపిణీ**

**వాస్తవం : కాటారం**

స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ప్యాడ్లు, పెన్నులు,ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకుడు కొట్టే సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమీపిస్తున్న పదోతరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ సామాగ్రి అందజేస్తున్నా మని తెలిపారు. అందించిన సామాగ్రిని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సహకరించిన సతీష్ వారి బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సభ్యులు సుమన్, సందీప్, బాలరాజు, రాజబాపు,సంజయ్ పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయినిలకు శాలువాలతో ఘన సన్మానం చేశారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ...అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, సమాన హక్కులు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు నాతరి నాగమణి, చింతల హరిష్మ, మాదవి, నవ్య పాల్గొన్నారు.




# అనాథ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వాస్తవం : జగదేవపూర్**

భర్త తల్లిదండ్రులు అకాల కమృతి చెందడంతో అనాథగా మిగిలిన తోటి స్నేహితురాలికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన ఎల్మ పద్మ భర్త గత ఆరు సంవత్సరాల క్రితం మృతి చెందగా, తన ఇద్దరు పిల్లలతో స్వగ్రామమైన మునిగడప లోని తన తల్లి దండ్రుల వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు .అయితే గత రెండు సంవత్సరాల క్రితం తల్లి గుండెపోటుతో మృతి చెందగా, తన తండ్రి నరసయ్యతో కలిసి ఉంటున్నారు. ఇటీవల నరసయ్య సైతం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఒంటరి అయిన పద్మకు ఎలాంటి స్థిరాస్తు లేకపోవడంతో కడు పేదరికం అనుభవిస్తున్నారు. ఇది గమనించిన 2001 సంవత్సరం పూర్వ విద్యార్థులు నరేష్ ,నవీన్ ,సత్యనారాయణ ,సతీష్, బాలలక్ష్మి, జయ ,సబిత, సాహిన్ శనివారం ఆమెను పరామర్శించి రూ.11000 నగదు, 75 కిలోల బియ్యం అందజేశారు.

## ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో
# మహిళ ఆరోగ్యంపై అవగాహన



**వాస్తవం: వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ రజిత "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా శనివారం వేములవాడ మండలం హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యుల నిపుణులచే మహిళ ఆరోగ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలందరు, ప్రజలు ప్రత్యేక వైద్య నిపుణులు ఏర్పాటు చేయబడిన ఆరోగ్య సేవలను వినియో గించుకోవాల్సిందిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద అధికారి డాక్టర్ దివ్యశ్రీ, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి
# ప్రత్యేక పూజలు



**వాస్తవం:వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చారణల మధ్య మండప ఆరాధన, ఆవాహిత హోమం, ఔపాసనం, బలిహరణం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సమయంలో సదస్యం, ఔపాసనం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# కక్షిదారులకు సత్వర న్యాయం అందాలి

**రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ**

**వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపనలో పాల్గొనగా, హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.... రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టుకు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్‌లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్‌ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ద చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు. ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ పేర్కొన్నారు. పెద్ద టెక్స్టైల్ పవర్ లామ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్‌లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు





ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, అదనపు జిల్లా జడ్జి బి పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికారిక కార్యదర్శి, పి లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు కావేటి సృజన, గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి లక్ష్మీరాజం, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**వాస్తవం, దౌల్తాబాద్ మార్చి 7:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు శేషయ్య అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని పేర్కొన్నారు. పాఠ్యాంశాలను పూర్తిగా అవగాహన చేసుకొని, సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ధైర్యంగా ప్రశ్నాపత్రాన్ని చదివి సమాధానాలు రాయాలని తెలిపారు. ముఖ్యంగా గత ప్రశ్నాపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందిస్తూ చదువుపై దృష్టి పెట్టేలా చూడాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమ్మ, ఫ్రాన్సిస్ చౌరీ, మేనక, కృష్ణవేణి, విజయలక్ష్మి, మంజుల, భూపతి రెడ్డి, మహేశ్వరి, స్రవంతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం



**మున్సిపాలిటీలోను జోరుగా పనులు**

**వాస్తవం : అందోల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జోరందుకుంది. గ్రామ గ్రామాల్లో పనులు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ పనులు ముమ్మరం చేశారు. అలాగే నీటి కుళాయిలు శుభ్రం చేయుట పిచ్చి మొక్కలు తొలగించుట, దోమల మందు పిచికారి, పాఠశాల భవనం శుభ్రం చేయుట గ్రామపంచాయతీ బోనాలు శుభ్రం చేయుట లాంటి పనులు ముమ్మరంగా సాగాయి. అలాగే అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ,చిట్టిబాబులు, మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఇది మొదటి రోజు మాత్రమేనని ఇంకా మూడు మాసాలు నడుస్తుందని మూడు మాసాలలో ఎన్నో ప్రగతి కార్యక్రమాలు ప్రభుత్వం తరఫున చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాలలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**వాస్తవం: వేములవాడ**

వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ....మహిళ సృష్టికి మూలమని, శక్తి స్వరూపిణి, కుటుంబానికి వెన్నెముకని, ఓర్పు, సహనం, ప్రేమతో కుటుంబాన్ని నడిపిస్తూనే నేడు విజ్ఞాన శాస్త్రం నుండి అంతరిక్షం వరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారని అన్నారు. మహిళ వంటింటికే పరిమితం కాకుండా ప్రపంచ ప్రతిభకు నిదర్శనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యా యురాలు పులి శారద, లిక్కిడి మంజుల పాల్గొన్నారు.

## సమన్వయంతో గ్రామాభివృద్ధికి

# ప్రణాళికలు రూపొందించుకోవాలి

**వాస్తవం : చిరుగుమామడి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని నవాబుపేటలో నిర్వహిస్తున్న పారిశ్యుద్ధం,మురికి కాలువల పనులు,గ్రామ పంచాయతీ నల్లా పైపు లైన్ లీకేజీ పనులను శనివారం ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ గుళ్ళ రజిత రాజు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని ప్రజాసమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని ఎంపిడిఓ విజయ్ కుమార్ సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో భాగంగా నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన పారిశ్యుద్ధ పనులు,పలు వార్డులలో గ్రామపంచాయతీ పైపు లైన్ లీకేజ్ పనులను పరిశిలించారు.ఈ సందర్భంగా వారి వెంట ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు పిల్లి తిరుపతి,పోతర వేణి ఆగయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సంపత్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.



## ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న

# నిందితులపై కేసు నమోదు

**జైపూర్ : వాస్తవం, మార్చి 7**

చెన్నూర్‌లో గల ఇసుక క్వారీ నుండి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ డెలివరీ ఆర్డర్ తీసుకొని నిర్ణీత గడువు ముగిసిన తర్వాత తదుపరి రోజు అనగా తేదీ:05.03.2026 రోజున ఆ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న పది మంది లారీ డ్రైవరుల మీద కేసు నమోదు చేశారు.నిర్ణీత తేదీ డెలివరీ అడ్రస్ వద్దకు ఇసుకను సరఫరా చేయకుండా ఇతర ప్రాంతంలో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించిన ఆ లారీలను ఎస్ టీ పి పి,జైపూర్ వద్ద సీజ్ చేశారు. వారు తమ యజమానుల ఆదేశాల మేరకు నిర్మల్ లోని డెలివేరి అడ్రసు వెంగ్యాపేట్‌కు వెళ్లకుండా జైపూర్,ఎస్ టీ పి పి వద్దే ఇసుకను అన్లోడ్ చేస్తే ఎక్కువ ధర వస్తుందని ఇక్కడికి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీనిపై చెన్నూర్ ఇసుక క్వారీ ఇన్చార్జి బెల్లంకొండ భార్గవ్ రావు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంబంధిత లారీ డ్రైవర్లు, యజమా నులు తప్పుడు సమాచారం ద్వారా ఇసుకను లోడ్ చేసుకొని ప్రభుత్వాన్ని తప్పు తోవ పట్టించేలా అలాగే ఇతర ప్రాంతంలో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా, ఆ ధరఖాస్తు మీద ఏఫ్ ఐ ఆర్ నమోదు చేసి, ఆ ఇసుక లారీ లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జైపూర్ సీఐ మాట్లాడుతూ ఈ కేసులో బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా రవాణా చేయడం లేదా డెలివేరి చేయాల్సిన ప్రదేశం లో కాకుండా ఇతర ప్రాంతాల్లో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించినచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.





## భక్తిశ్రద్ధలతో గరుడ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**వాస్తవం : ఆందోల్**

గరుడ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. అందోల్ జోగిపేట మున్సి పల్పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన శ్రీ గరుడ ఆంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. గణపతి పూజ, రుద్రాభిషేకం, సూక్త పారాయణం, అష్టోత్తర శతనామ పూజ, ఆంజనేయ స్వామికి చందన లేపనం, దేవ యజ్ఞం, హనుమాన్ చాలీసా, అన్నదానం తదితర కార్యక్రమాలతో పూజలు ఘనంగా జరిగాయి. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ చిట్టి బాబులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆ వార్డ్ కౌన్సి కౌన్సిలర్ శోభ నారాయణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు సురోత్తం రెడ్డి,కాలనీ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముందస్తుగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల శివారు చంద్రంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయనులకు, సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులకు మహిళ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొండికొప్పుల రవి, మధుసూదన్, అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.స్త్రీ లేకుంటే జననం లేదు.స్త్రీ లేకుంటే సమాజం లేదు.స్త్రీ భవిష్యత్తు లేదని, స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ రెడ్డి



**వాస్తవం -ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన ఓ.రమేష్ ప్రభుత్వ ఉపాధ్యాయులు తన తండ్రి గంగారాం గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ముప్కాల్, రెంజర్ల, నల్లూర్, కొత్తపల్లి, వేంపల్లి గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ ఎస్టీ హాబ్ పై అవగాహన సదస్సు




**వలిగొండ : వాస్తవం:**

ఎం ఎస్ ఎం ఈ ర్యాంపు కార్యక్రమం కింద జిల్లా పరిశ్రమల కేంద్రంలోని ఎంటర్ ఎంటర్ ప్రేన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెంటర్ ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సమైక్య భవనంలో జాతీయ ఎస్సీ ఎస్టీ హాబ్ పై దాదాపు 30 మందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ ఎస్టీ ఆఫీసర్ శ్రీకాంత్ ఎస్సీ ఎస్టీలకు ఉన్న అవకాశాల స్కీములు బెన్ఫిట్ ల గురించి వివరిస్తూ ఎస్సీలు, ఎస్టీలు వ్యాపారం ఎలా చేసుకోవాలి దాని యొక్క వీధి విధానాలపై అవగాహన కల్పించారు వలిగొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగార్జున మాట్లాడుతూ అర్హులైన వారు సరైన పత్రాలతో బ్యాంకును సంప్రదిస్తే ముద్ర రుణాలు సులభంగా మంజూరు అవుతాయని బ్యాంకుల రుణాల విషయంలో బ్యాంకుల వీధి విధానాలు షరతులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వివరించారు ఈ కార్యక్రమంలో ఈ డి సి అసిస్టెంట్ మేనేజర్ మహేష్ ఏపిఎం అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచంద్రు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమళ్ళ యాదగిరి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**వాస్తవం, దౌల్తాబాద్, మార్చి 7:** ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి నాగరాజు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఆరోగ్య సమస్యలు, మానసిక రుగ్మతలు, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు మొత్తం 110 మందికి వైద్య సేవలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 25 మందిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర రావు, ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఉప సర్పంచ్ బాల కృష్ణ, వైద్యులు స్రవంతి, సాయి, ముఖేష్, నిఖిల్, శ్రీనివాస్, పాండ్యన్, సూపర్వైజర్ రుతమ్మ, నర్సింగ్ అఫీసర్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ శ్యాంసుందర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పన్నులు కట్టే ప్రజలకు

# కనీస మర్యాద కరువు?

**ప్రజా పాలనపై బీఆర్ఎస్ ధ్వజం**
**పురపాలక మేనేజర్‌కు**
**వినతి పత్రం అందజేత**



**వాస్తవం, హుస్నాబాద్ ;**

పురపాలక కార్యాలయానికి లక్షల రూపాయలు పన్నుల రూపంలో చెల్లించే ప్రజలకు కనీస మర్యాద కరువైందని బీఆర్ఎస్ నాయకుడు, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి మండిపడ్డారు. వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలను గౌరవించే విధంగా చూడాలని కోరుతూ శనివారం పురపాలక మేనేజర్ సంపత్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.... పురపాలక కార్యాలయానికి ఆయా పనుల మీద వచ్చే ప్రజలకు కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేకుండా చేయడం ప్రజలను అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆచరణలో శూన్యం అని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పేద ప్రజలను ఇబ్బందులు పెట్టే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పురపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూర్చోవడానికి కుర్చీలు తీసివేస్తే ప్రజల ఓట్లతో గెలిచిన పాలకవర్గం ఏమి చేస్తుందని ప్రశ్నించారు? ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకుని సమస్య వెంటనే పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ భాష,మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు గా దెపాక రవీందర్, బొల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇంద్రాల సారయ్య, మేకల వికాస్ యాదవ్, దొంతర బోయిన శ్రీనివాస్ ఉన్నారు.

# నాగంపేట్ గ్రామంలో శ్రమదానం



**వాస్తవం -ముప్కాల్:** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో శనివారం రోజు 'ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడి కేంద్రాల్లో శ్రమదానం నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగా ధర్, ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.లక్ష్మణ్, అంగన్వాడి టీచర్లు అంబికారాణి, వార్డు సభ్యులు కేతరి నారాయణ, బోండ్ల రవి కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెంజర్ల గ్రామంలో

# మహిళా దినోత్సవం



**వాస్తవం -ముప్కాల్ :**

ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో శనివారం రోజు ఉదయం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడి టీచర్లను, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐకేపీ సిబ్బందితో పాటు ఇతరులను సైతం సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య భూమేశ్వర్, ఉప సర్పంచ్ ఆకుల రాజేందర్, కార్యదర్శి నరేష్, గ్రామ స్థాయి అధికారులు, వార్డ్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వాస్తవం,హుస్నాబాద్ ;** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహళా అధ్యాపకులకు మరియు మహిళా సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... స్త్రీలు అన్ని రంగాలలో ముందు ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. మహిళ ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా, అలాగే బిడ్డగా ఎన్నో రూపాలలో పురుషుల జీవితంలో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడారు. స్త్రీ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని , స్త్రీలు అన్ని రంగాలలో తన సత్తాను చాటుతున్నారని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులని బాగా చదువుకోవడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఒక మహిళగా తాను భారత రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ వల్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక కాగలిగానని తెలిపారు. పురుషులతో సమమేకమై స్త్రీలు ముందడుగుతో సమాజంలోని అన్ని వర్గాలకు లాభం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ అతిథి , హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ... తన భర్త సహకారంతో రాజకీయ రంగంలో సేవలు అందిస్తున్నానని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో పాల్పడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకుల డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బాలరాజు, డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ చంద్రమౌళి ఇతర అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది ,విద్యార్థులు కలిసి నిర్వహించారు.

# నేటి పిల్లలే రేపటి దేశ నిర్మాణ కర్తలు

**ఘనంగా జిఎస్ శాంతినికేషన్ 13వ వార్షికోత్సవ మహోత్సవం**

**విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకోవాలి**

**విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల కృషి ఉండాలి**

**చర్ల :వాస్తవం**

మండల కేంద్రంలోని జిఎస్ శాంతి నికేతన్ విద్యాలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలను శనివారం కరస్పాండెంట్ గిరిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ ఐ) కేశవ్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఈదయ్య, ఎంఈఓ పరిటాల వెంకట రమణ, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మీకోసం మేమున్నాం సహాయం కమిటీ చైర్మన్ మేలి ప్రకాష్,లకు ఘనంగా స్వాగతం పలుకుతూ వేదిక మీదకు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్ల ఎస్సై కేశవ్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి సృజనాత్మక, వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పాఠశాలపై సమాజంలో విశ్వాసం బలపడుతుందని పేర్కొన్నారు.విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నతనం నుంచి మంచి విద్య నేర్చుకోవాలని దానితో ఏదైనా సాధించవచ్చు అని ప్రైవేట్ పెద్ద స్కూల్‌లతో పోటీపడుతూ ఏమాత్రం తీసుకొని విధంగా మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాలను ముందుకు నడిపిస్తున్న కరస్పాండెంట్ గిరి శంకరును అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో13 సంవత్సరాలుగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్న జిఎస్ శాంతి నికేతన్ కరస్పాండెంట్ గిరి శంకర్ ఎక్కడ రాజీ పడకుండా స్కూల్స్ నడపటం చాలా గొప్ప విషయం అన్నారు. తరువాత ఎంపీడీవో ఏదయ్య మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకున్నట్లయితే సమాజంలో మంచి వ్యక్తులుగా సమాజ ఎదుగుదలకు తోడ్పడుతారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలని ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈఓ పరిటాల వెంకటరమణ అన్నారు. తరువాత మీకోసం మేమున్నం సహాయ కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతోపాటు ఇష్టమైన రంగాల్లో రాణించేందుకు దృష్టి సారించాలని అన్నారు. చిన్నారుల నృత్యాలు నాటకాలు, వివిధ రకాల వారి టాలెంట్లను ప్రదర్శించి ఆహుతులను అలరించారు టాలెంట్ ప్రదర్శించిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.






# మావోయిస్టు పేరిట బెదిరింపు లేఖలు


**ఆ లేఖలు అసలివా ? నకిలీ వా?**

**నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే మావోయిస్టుల పేరిట లేఖలు**

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్**

**చర్ల :వాస్తవం**

పోలీసుల కూంబింగ్ ఆపరేషన్లతో మావోయిస్టుల బలం తగ్గడంతో, వారు లొంగుబాటుకు మొగ్గు చూపుతున్న తరుణంలో, ఇలాంటి నకిలీ లేఖలు స్థానిక నేతల్లో గుబులు భయం పుట్టిస్తున్నాయి. మావోయిస్టు పేరిట వస్తున్న బెదిరింపు లేఖలతో తనకు, తన కుటుంబానికి మన శ్శాంతి లేకుండా ఉంటుందని, స్థానిక కాంగ్రెస్ నేత టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గా ప్రసాద్ మీడియా ఎదుట వాపోయారు . తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే తనపై మావోయిస్టుల పేరుతో లేఖలు విడుదల చేస్తున్నారని, దీని వల్ల తనకు మనశ్శాంతి కరువై మానసిక క్షోభకు గురవుతున్నానని, వీటిపై పోలీసులు తక్షణమే విచారణ జరిపి లేఖలు అసలువా నకిలీవా తేల్చి తగిన చర్యలు తీసు కోవాలని టిపిసిసి ప్రధాన కార్య దర్శి నల్లపు దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత 40 సంవత్సరాలుగా నిజాయితీగా సుదీర్ఘ రాజకీయం చేస్తూ, ఎటువంటి అవినీతికి తావు లేకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలతో మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, గెలుపుకు అనేక మార్లు కృషి చేశానని, పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే అనేక పథకాలను పేదల దరి చేర్చానని, మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాను తానే నమ్మించి ఆసుపత్రికి తీసుకు వెళ్తానని చెప్పి పోలీసులకు ఒప్ప జెప్పినట్లు,ఆ తదనంతరం ఎన్ కౌంటర్ జరిగినట్లు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ మావోయిస్టు పార్టీ పేరిట డిసెంబర్ నెలలో లేక విడుదల చేశారని,తదనంతరం జన వరి 2న మావోయిస్టు పార్టీ నాయ కుడు విప్లవ పేరుతో తనను తుదముట్టిస్తామంటూ మరొక లేఖ విడుదల చేశారని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు తెల్పడంతో జిల్లా పోలీసులను కలవమని ఆదేశించగా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని కలిసి ఫిర్యాదు చేసి ఉన్నానని అన్నారు.తదనంతరం శుక్రవారం మార్చి 5న మావోయిస్టు పార్టీ కేంద్ర ఏరియా కమిటీ పేరుతో మరొక లేఖ విడుదల చేశారని, ఈ లేఖలు అసలువో,నకిలీవో తేల్చి తగు న్యాయం చేసేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం చర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.దీనిపై సత్వరమే పోలీసులు దృష్టి సారించి తగు న్యాయం చేయాలని కోరా రు.40 సంవత్సరాల సుదీర్ఘ రాజ కీయ ప్రస్థానంలో ఏనాడు ఎవరికీ అన్యాయం చేసి ఎరుగనని, పేదల వెంటే ఉంటూ, పేదల అభివృద్ధి కోసం కృషి చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశానని, ప్రతిపక్షంలో ఉండగా అనేక ఆటుపోట్లు ఎదురైన మొక్క వోని ధైర్యంతో కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నానని, కార్య కర్త స్థాయి నుంచి నేడు పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎదిగానని అటువంటి తనపై ఓర్వలేని కొందరు కావాలనే లేఖలు సృష్టిస్తూ, తననూ, కాంగ్రెస్ పార్టీ నాయ కులను, కార్యకర్తలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. అలాగే మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా అనే అతన్ని నేను ఎప్పుడూ చూడలేదని, అతను ఎవరో కూడా తెలియదని, కావాలనే నా మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీనివల్ల తాను తన కుటుంబం మనోవేదనకు గురవుతూ మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, పోలీసులు వెంటనే తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, నాయకులు విజయ్ నాయుడు, సుందరి సురేష్, సోడి చలపతి, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వాస్తవం



# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలి

**అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా..**

**శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం**

**త్వరగా లొంగిపోవాలి..**

**లొంగిపోయిన వారికి పునరావాసం**

**లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం**

**ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం**

**సీఎం రేవంత్ రెడ్డి పిలుపు**

**సీఎం ఎదుట లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు**

**హైదరాబాద్, మార్చి 7:** 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయి పోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల లొంగు బాటు




కు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'..రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని అన్నారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు..

**31 ఏకే 47, ఆయుధాలు అప్పగింత**



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు . లొంగిపోయిన వారిలో మావోయిస్టు నేతలు దేవ్‌జీ , బడే చొక్కారావు గన్‌మెన్‌లు ఉన్నారు.శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యాన సీఎం సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం 130 మంది 124 తుపాకులతో లొంగిపోవడం విశేషం. వీటిలో 31 ఏకే 47 తుపాకులున్నాయి. ఈ సందర్భంగా నక్సల్స్ అప్పగించిన తుపాకులను సీఎం పరిశీలించారు. లొంగి పోయిన వారిలో 125 మంది చత్తీస్‌గఢ్, 4గురు తెలంగాణకు చెందిన అజ్ఞాతంలో ఉన్నవారు , ఒకరు ఏపీకి చెందిన వారని డీజీపీ వెల్లడించారు.





## కాళేశ్వరం కూలితే..

# ఈ నీళ్లెక్కడివి?

**సీఎం రేవంత్ చిల్లర మాటలు మానుకోవాలి**

**ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే ఎండబెడ్తున్నరు**

**బీఆర్ఎస్ నాయకులపై కక్షతో ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ కక్ష**

**కాళేశ్వరం జలాలతోనే మూసీ శుద్ధికి ప్రణాళికలు**

**బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు**

**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువ,గోపాల్‌రావుపల్లిలో ఎండిన పంట పొలాల పరిశీలన**

**పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్**

**వాస్తవం :గంగాధర:**

కాళేశ్వరం కూలిందని చిల్లరమాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. వరద కాలువకు, ఇతర ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్ల ద్వారానే మిడ్ మానేరు, రంగనాయకసాగర్, పోచమ్మసాగర్, మ ల్లన్నసాగర్‌తోపాటు వరద కాలువను నింపుతున్నారని తెలిపారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టు 6, 8 ప్యాకేజీల నుంచి మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తూనే మరోవైపు ప్రాజెక్టు కూలిపోయిందని కాళేశ్వరాన్ని వాడకుండానే దేశంలోనే అత్యధిక పంటలను పండిస్తున్నామని రేవంత్, కొందరు మంత్రులు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.'కాళేశ్వరం నీళ్లతో రిజర్వాయర్లు నింపుతున్నది నిజం. లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నది నిజం. అందుకే ఇవాళ వరద కాలువ దగ్గరికి వచ్చి రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తున్నం' అని చెప్పారు. మేడిగడ్డకు సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేయాలని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా బీఆర్ఎస్‌పై పగతో సీఎం రేవంత్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఫలితంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ ఇప్పటికైనా పిచ్చికూతలు మానుకొని మిగిలిన కాల్వలు తవ్వి ఆయకట్టును పెంచాలని హితవు పలికారు. తమ హయాంలోనే రూ.2, 052 కోట్లు ఖర్చుచేసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ హయాంలో మిడ్ మానేరు పనులు కేవలం 25శాతం మాత్రమే జరిగాయని, తమ ప్రభుత్వ హయాంలోనే రూ.1,586 కోట్లు ఖర్చు చేసి, 90శాతం కాంక్రీట్, ఎర్త్ పనులు, వంద శాతం గేట్ల పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మరో రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కింద వరద కాలువను సజీవంగా మార్చామని వివరించారు. ఆ తర్వాత మధురానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్, ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. చొప్పదండి నియోజకవర్గలోని 500మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ కర్ణుడు కాదని, కుంభకర్ణుడని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను సైతం దానం చేసిన త్యాగధనుడని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూలగొడుతుంటే ఆ విధ్వంసాన్ని చూసి బందోబస్తుకు వెళ్లిన ఒక ఎస్సై కన్నీళ్లు పెట్టుకున్న వీడియో చూసి దేశమంతా చలించినా, రేవంత్‌రెడ్డి మాత్రం వీసమెత్తు కూడా బాధపడలేదని విమర్శించారు.కట్టడం చేతగాని రేవంత్‌కు కూల్చే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. సకాలంలో చెరువులు నింపకపోవడం వల్ల గోపాల్‌రావుపల్లి, మల్కపేట గ్రామాల్లో 500 ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కరీంనగర్, జగిత్యాల జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జీవీ రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం



# హైదరాబాద్‌లో
# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు

**టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు**

**హైదరాబాద్, మార్చి 07:** నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని లాలాపేట పరిధిలో నిర్వహిస్తున్న ఒక గోడౌన్ పై టాస్క్ ఫోర్స్ సికింద్రాబాద్ జోన్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన ముందస్తు సమాచారంతో, లాలాగూడ పోలీసులతో కలిసి లాలాపేటలోని 'జానీ అల్లం వెల్లుల్లి పేస్ట్' గోడౌన్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో, ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అల్లం, వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండాలని, రంగు మారకుండా ఉండటానికి నిందితులు ఎసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు తేలింది. ఈ సోదాల్లో దాదాపు 1,915 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 30 కిలోల ఎసిటిక్ యాసిడ్, పేస్ట్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర ముడి సరుకులు, ప్యాకింగ్ మెటీరియల్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో



ప్రధాన నిందితుడు నీలా వెంకటేశ్వర్లుతో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం నలుగురు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం లాలాగూడ పోలీసులకు అప్పగించారు. నకిలీ బ్రాండ్ లేబుల్స్‌తో ప్యాకింగ్ చేసి నగరాల్లోని పలు కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

## పారిశుద్ధ్య మహిళ కార్మికులకు సన్మానం



**వాస్తవం : వేములవాడ**

పారిశుద్ధ్య మహిళ కార్మికుల సేవలు విలువైనవని ధర్మ టీచర్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ అన్నారు. ధర్మ టీచర్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో అంబేద్కర్ నగర్‌లో శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ... సమాజంలోని మహిళా పారిశుద్ధ్య కార్మికులు మన సమాజానికి గొప్ప సేవలు చేస్తున్న వారి సేవలను ప్రభుత్వం గుర్తించి వారు ఆత్మగౌరవంగా బ్రతకాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి కమలాకర్, బాలే రంజిత్ కుమార్, జింక శ్రీధర్, దీకొండ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్‌లో
# సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు



**ఫోక్సో చట్టం పై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ప్రదర్శన.**

**వాస్తవం : రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జి. శరవన్ కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం ఆవరణలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, గ్రేహౌండ్స్‌కు చెందిన డీఎస్పీలు జ్ఞానేశ్వర్, బేగ్, కలీంలతో పాటు రాజేంద్రనగర్ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. గోవర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... ప్రాథమిక విద్య అతి ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. ప్రాక్టికల్ విద్యా బోధన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన, అవసరమున్న అంశమని తెలిపారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన తల్లిదండ్రులను ఆలోచింపజేసిందని పేర్కొన్నారు. చదువుకుంటేనే భవిష్యత్తు ఉందని, విద్యార్థి దశలోనే



విద్యార్థులు చదువు పట్ల దృష్టి సారించాలన్నారు. చదువుకునే సమయంలో సెల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ గేముల జోలికి వెళ్లవద్దని విద్యార్థులకు సూచించారు. సెల్ ఫోన్ లో వచ్చే సమాచారాలను ఒకటికి పది సార్లు అధ్యయనం చేసి చెడు వాటికి దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో ప్రాథమిక విద్య చదివిన 150 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లను, మెడల్స్‌ను ఆయన అందజేశారు. విద్యార్థులు చేపట్టిన 32 రకాల డ్యాన్సులు విద్యార్థులను, తల్లిదండ్రులను, చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. లుంగీ డాన్స్, పెద్దిరెడ్డి సాంగ్ అందరిని నవ్వించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జి. కళ్యాణి, ఎం. రాంబాబు యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపాల్ అఫ్సర్ షహీన్, ఉపాధ్యాయులు లావణ్య, తులసి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# కాచాపూర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**శంకరపట్నం : వాస్తవం**

మహిళలు కుటుంబ సంక్షేమం కోసం శ్రమించే త్యాగశీలులని,సమాజ అభివృద్ధికి వెన్నెముకలా నిలుస్తున్నారని శంకరపట్నం తహసీల్దార్ కె సురేఖ కొనియాడారు. కాచాపూర్ సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్ ఆధ్వర్యంలో శనివారం శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామంలోని రైతు వేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సురేఖ మాట్లాడుతూ.. స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి మరణించే వరకు అనేక కష్టాలు, వివక్షలు, హింసలను ఎదుర్కొంటూనే ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా తమ సర్వస్వాన్ని కుటుంబం, సమాజ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీ ఓ ప్రభాకర్, ఏపీవో శారద , శిక్షణ పొందుతున్న వార్డు సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ బోనాలు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి,తిమ్మాపూర్ గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లిలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో,తిమ్మాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు ఇంటింటి నుంచి బోనాలు తీసుకుని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. బైండ్లోల్ల జమిడికలు,డప్పుల చప్పుళ్ల మధ్య శివసత్తులు పరవశమై శిగాలు ఊగుతూ ప్రత్యేక నృత్యాలతో ఆలయం వద్దకు చేరుకున్నారు.అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు.

## అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**నిర్వహించిన అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్**

**వాస్తవం : రామగుండం రూరల్**





పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం తహసిల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మహిళల అభివృద్ధి లేకుండా సమాజ ప్రగతి సాధ్యం కాదని,మహిళలకు సమాన గౌరవం,అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిదని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణ పండుగ వాతావరణంలో కళకళలాడింది. మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో కార్యాలయ మహిళా సిబ్బంది,స్థానిక మహిళలు,విలేకరులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాటల పోటీలు,వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసిప్రోత్సహించారు.ఈ సందర్భంగా మహిళలను ప్రత్యేకంగా సన్మానించి వారి కృషిని కొనియాడారు.సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రను గుర్తించి వారికి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణానికి కూడా బలమైన పునాది అని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య,ఉద్యోగం, వ్యాపారం,రాజకీయాలు వంటి అన్ని రంగాలలో అద్భుత విజయాలు సాధిస్తూ దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల శక్తి, ప్రతిభను గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మహిళలకు గౌరవం ఇవ్వడం, వారి అభివృద్ధికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని, ఆలాగే కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసిందని అంతర్గం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకాంబరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు,టిటిఎస్,మల్యాల తిరుపతి డిటి ఆ తాసిల్దార్,శైలజ ఎంపీఎస్ఓ,వంగూరు త్రివేణి సీనియర్ సహాయకులు,గిరిధవర్లు రమేష్, శ్రీమన్, జిపిఓలు పోషాలు,సుమలత,శంకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్,వినోద,పుష్పలత,శ్రీనివాస్ జూనియర్ సహాయకులు తాసిల్దార్ కార్యాలయం,ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు, ఉపాధ్యాయినీలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిటిఎస్ అంతర్గం రమేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**వినూత్న ఆలోచనతో**

# ముందుకు వచ్చిన దాయం శేఖర్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

రాజకీయ నాయకుల దృష్టిలో పడడానికి కిందిస్థాయి నేతలు వివిధ రకాల ఆలోచనలతో ముందుకెళుతూ వారిని ఆకర్షిస్తున్నారు. విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జూబ్లీహిల్స్ సేవాదళ్ ప్రెసిడెంట్ దాయం శేఖర్ విన్నూత ఆలోచనతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఉన్న లోగోను మినరల్ వాటర్ బాటిల్ కు ముద్రించారు.శనివారం నాటికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టి వంద(100) రోజులు పూర్తి సందర్భంగా వారు నియోజకవర్గంలోని డివిజన్ల లో శనివారం చేసిన అభివృద్ధి పథకాల శంకుస్థాపన కార్యక్రమంలో ఈ వాటర్ బాటల్‌ని కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పంచిపెట్టారు. ఏది ఏమైనా విన్నుత నిర్ణయంతో ముందుకు వచ్చిన దాయం శేఖర్ గురించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించుకున్నారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## తోకల శ్రీనివాస్ రెడ్డి

**వాస్తవం : రాజేంద్రనగర్**

స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో సీనియర్ నాయకులు సంతు గౌడ్ ఆధ్వర్యంలో ఏ టి జి ఫౌండేషన్ నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.డివిజన్లోని ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన ఏటీజీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్,మురళి,గోపాల్ నాయక్,భూషణ్, ప్రభుదాస్,గురుస్వామి,రంజిత్ సింగ్,భరత్,రమేష్ రెడ్డి, కురుమూర్తి,శంకర్ రెడ్డి,స్థానిక యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ పెద్దమ్మ బోనాల పండుగ

## వైభవంగా శ్రీ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ముదురాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల ముత్తైదువులు ఇంటికో బోనం వండి అలంకరించి దప్పుల వాయిద్యాలతో బైండ్ల కళాకారుల మంత్రోచ్ఛరణలు, దండకాలు, నృత్యాలతో బయలుదేరి ఊరు నడిబొడ్డున గావు పెట్టి శ్రీ పెద్దమ్మ దేవాలయానికి వెళ్లారు.శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ దేవతల పూజారులు గొల్లె రామకృష్ణ,మనోహర్,కళాకారుల బృందం ఆధ్వర్యంలో వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఆలయం ముందు గావు పెట్టి దోశం లేకుండా ప్రతి కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవ జాతరలో చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ తిప్పని భారతి- నగేష్,చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం



కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి-కనకరాజు, మాజీ ఎంపీటీ సభ్యులు వేల్పుల వనజ-దేవస్వామి, కాంగ్రెస్ కిషన్ మోర్చా నాయకులు బాణాల రవీందర్ రెడ్డి,తిప్పని నర్సయ్య,నలుమాసు రవీందర్ రెడ్డి,ఏరెడ్డి రాజిరెడ్డి,తదితరులు.గ్రామంతోపాటు పరిసర గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు,కులస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# భక్తునికి కలలో లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యక్షం

## బుగ్గ పరిసరాల్లో ప్రత్యేక మహిమలు
## అంగరంగ వైభవంగా భక్తుల పూజలు

వాస్తవం : బెల్లంపల్లి

బెల్లంపల్లి బుగ్గ అటవీ ప్రాంతం సమీపంలోని బుగ్గ గూడెం,కరిశల ఘట్టం ప్రాంతంలో నెలకొన్న మహిమ గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి బుగ్గ గూడెం గ్రామానికి చెందిన గుండా గణపతి, గుండా పోసక్క దంపతులతో పాటు తాండూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, అభినవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అభినవ సంతోష్ కుమార్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే బుగ్గ గూడెం గ్రామానికి చెందిన గుండా గణపతి కి రెండేళ్లుగా లక్ష్మీనరసింహస్వామి కలలో కనిపిస్తూ తనను బుగ్గ ప్రాంతంలో కొలువై ఉన్నట్లు సంకేతాలిస్తున్నారు.ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా గణపతి దంపతులు తన పత్తి చేనులో స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం స్వామివారికి అర్చకులు సమక్షంలో పూజలు నిర్వహించేందుకు చేనులో బిందెతో నీళ్లు పోసి పూజలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసారిగా నీళ్ల ప్రవాహం ఉవ్వెత్తున ఉబికి వస్తూ మహిమ చూపింది.దీంతో ఈ ప్రాంతంలో స్వామి





వారి అనుగ్రహం ఉందని భావించి శనివారం తన కుటుంబ సభ్యులతో అక్కడే చలువ పందిరి వేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటానికి అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామి వారి పేరిట అన్నదానం చేపట్టారు. ఈ విషయం శనివారం రాత్రి వరకు దావానలం లా వ్యాపించింది.

# క్రీడలతోనే మానసిక శారీరక ఉత్తేజం

## ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

వాస్తవం : డి హీరేహాళ్

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలంటే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా అలవర్చుకోవాలని తద్వారా ఈ క్రీడలతోనే మానసిక ఉత్తేజం శారీరక మరియు మానసిక దృఢత్వానికి దోహద పడుతుందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలో ఉన్నటువంటి జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాల నందు విద్యార్థినులతో కలిసి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా మహిళలు సమాజంలో ఎదురయ్యేటటువంటి మానసిక శారీరక ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో క్షుణ్ణంగా వివరించడం జరిగినది సమాజంలో పేదరికం పాల ద్రోలాలంటే అది కేవలం చదువు ద్వారా సాధ్యమవుతుందని కావున ప్రతి ఒక్క విద్యార్థులు చదువు పట్ల అంకిత భావంతో



ఎదిగి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే ప్రక్రియలో భాగంగా క్రీడా సామాగ్రిని తన సొంత నిధులతో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అందించడం జరిగినది ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో షటిల్, ఇతర క్రీడలను ఆడారు ఈ సందర్భంగా విద్యార్థులు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పురపాలక సంఘ ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలకసంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ దండి లక్ష్మి మరియు కమిషనర్ టీ.మల్లికార్జున్ ఆధ్వర్యంలో ముందస్తుఅంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయతో తయారు చేసిన కేకును కట్ చేశారు.మహిళలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సంతోషకరమైన,ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకొని మహిళా ఉద్యమకారులను గుర్తు చేసుకుని,వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఆటలు,పాటలతో వేడుక జరుపుకున్న ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లకు,మహిళా అధికారులకు,ఆఫీస్ సిబ్బందికి,పారిశుద్ధ్య మహిళా కార్మికులకు, మెప్మా రిసోర్స్ పర్సన్‌కి,సమైక్య ఓబీలకు సన్మానం చేశారు.ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పద్మ,కౌన్సిలర్స్,మెప్మా రిసోర్స్ పర్సన్స్,పారిశుద్ధ్య కార్మికులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను
# ప్రారంభించిన సర్పంచ్
## ఉషా సంతోష్ మేస్త్రి



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం నుంచి శక్కర్గకు వెళ్లే మార్గంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి ప్రారంభించారు.గ్రామాభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి. సాయిలు, గోపి బండివార్,వార్డ్ సభ్యులు మరియు సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.